కథ

# కొండచిలువ

చిల్లర భవానీదేవి

రాత్రి పదవుతోంది. మెగాసిటీ మెల్లగా నిద్రలోకి జారుకునే ప్రయత్నంలో వుంది.

మంచంమీద వాలిందేగానీ పరిమళకు నిద్రపట్టడంలేదు. మనసంతా ఇవాళెందుకో అలజడిగా, అల్లకల్లోలంగా వుంది. ఈ పుట్టినరోజు పార్టీవల్ల ఆనందం కలగడం లేదు. ఏదో పోగొట్టుకున్న వెలితి స్పష్టంగా కన్పిస్తోంది.

రోజూ ఆఫీసులో ఎన్నో ఫైల్సు చూస్తూ ఎంతగా శ్రమించి పనిచేసినా ఎంత లేటుగా ఇంటికి వచ్చినా ఇంత హైరానాగా అన్పించలేదు. అసలు పుట్టిన రోజును జ్ఞాపకం చేసుకోవడమే తనకిష్టం వుండదు. రోజురోజుకూ వయసుమీద పడుతుంటే తెలియని గిల్టీగా వుంటుంది.

గిల్టీనెస్ అనవసరం అన్పించినా మనసును సమాధానపర్చుకోవడం కష్టంగానే వుంటుంది. ఫ్రెండ్స్ బలవంతం మీదే ఈ డిన్నర్ ఏర్పాటు చేసిందామె.

ఆలోచనల్లోంచి తేరుకోకుండానే లేచి వెళ్ళి చీర మార్చుకుని తేలిగ్గా వుండే తెల్లని నైటీ ధరించింది. తెల్లని ఆ నైటీ మీద ప్రింటుచేసిన గులాబీ పూలు చూస్తుంటే మనసుకు హాయిగా అన్పించింది. మెళ్ళో వున్న ఒంటిపేట ముత్యాలదండ, గాజులు, వాచీ తీసేసింది. జుత్తుకు పెట్టుకున్న క్లిప్స్ తొలగించింది.

నల్లని మేఘాల్లా మృదువైన జుత్తు మెడ క్రింది భాగమంతా స్వేచ్ఛగా పర్చుకుంది.

మొదటిసారిగా చూస్తున్నట్టు పరీక్షగా మొహాన్ని అద్దంలో పరిశీలించుకుంది పరిమళ. డ్రెస్సింగ్ టేబుల్ అద్దం ఆమె నిలువెత్తు రూపాన్ని నిస్సంకోచంగా ప్రకటిస్తోంది.

ఒక్కసారిగా ఉలిక్కిపడిందామె.

విరబోసుకున్న కురులు స్వేచ్ఛగా ఫ్యాన్ గాలికి ఎగురుతుంటే అంతకంటే స్వేచ్ఛగా ఎగురుతూ విహరిస్తోందో వెండితీగ. ఆవెండి వెంట్రుకను చేత్తోలాగి తడిమిచూసింది.

అప్రయత్నంగా గుండెల్లోంచి ఓ నిట్టూర్పు వెలువడింది.

లైటార్పి పడుకుందేగానీ నిదరపట్టడంలేదు.

వివిధభారతి ట్యూన్ చేసింది.

'యే మేరా ప్రేమ్ పత్ర్ పఢ్‌కర్.." రఫీ గొంతు ప్రేమార్ద్రంగా.

'ప్రేమ!' అంటే ఏమిటో?

కవులు, గాయకులు, రచయితలు ఈ రెండక్షరాల ప్రేమ గురించి ఎన్నిపాటలు, కథలు, కవిత్వం..అంతా ట్రాష్.

పక్కకి ఒత్తిగిల్లి పడుకుంది. రేడియో మోగుతూనేవుంది.

ఇన్ని పరిచయాలున్నా తన హృదయాన్ని కదిలించే వ్యక్తి ఇంతవరకూ తారసపడలేదెందుకో! అసలు తన మనసు తలుపులు తెరిచి వుంటేకదూ.

అమ్మనాన్నల ప్రేమ, అన్నయ్య ఆత్మీయత మధ్య ఆటల్లో పాటల్లో చదువులో ఫస్ట్ రావాలని పట్టుదల, తపనలతో ఆల్మారా నిండా బారులు తీరిన బహుమతులు, మెమెంటోలు, కప్పులు, మెడల్సే లోకంగా పెరిగింది.

అందరు ఆడపిల్లల్లా వంటింటి పన్లంటే పరమ బోర్. అభావనలే ఆమెనొక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌గా ఎదిగేలా చేశాయి. తగిన వరుడికోసం తల్లిదండ్రులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

కాలంతెచ్చిన మార్పును ఆమె తల్లిదండ్రులు అంగీకరించలేకపోయారు. పెళ్ళి చేసుకోనన్న పరిమళ నిర్ణయానికి నిరసన ప్రకటిస్తూ అమెరికాలో సెటిలయిన కొడుకు దగ్గరికి వెళ్ళిపోయారు వాళ్ళు. రోజంతా ఫైళ్ళలో మునిగితేలుతూ కాలం కరిగిపోతున్నా రాత్రిళ్ళు మాత్రం కొండచిలువలా చుట్టుకునే ఒంటరితనానికే పరిమళ మనసు తల్లడిల్లిపోతున్నది. ఈమధ్య అమ్మ దగ్గర్నుంచి ఉత్తరాలు రావడం కూడా తగ్గిపోయింది.

పెళ్ళంటే రాజీ. అది తనవల్ల కానిపని. ఒక మగవాడికి జీవితమంతా దాసోహం అనటాన్ని తన వ్యక్తిత్వం అసలు అంగీకరించదు.

ఈసంగతి స్పష్టంగా తెలిశాక అమ్మదగ్గర మంచి ఉత్తరాలికలేవు. ఆమె ఆఖరి కోరిక తనపెళ్ళి! బహుశః అది తీరని కోర్కికై ఆమె మృదుహృదయాన్ని గాయపరిచిందని అర్థం చేసుకుంది పరిమళ.

తల్లి జ్ఞాపకాలతో నిట్టూరుస్తూ రేడియో ఆఫ్ చేయబోతుండగా 'ముఖ్యప్రకటన' అనౌన్సుమెంటు విని ఆగిపోయిందామె.

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గురించిన హెచ్చరిక అది.

*** *** ***

తుపాన్ వార్తలు అందరినీ కలవరపరుస్తున్నాయి. తుపాన్ ప్రాంతంలో పునరావాస కార్యక్రమాలకు స్పెషల్ ఆఫీసరుగా పరిమళను నియమించడం వల్ల ఆప్రాంతాలకు బయలుదేరి వెళ్ళిందామె. ఇప్పుడామె మనసులో ఎలాంటి కలవరమూ లేదు. విధినిర్వహణా ఏకాగ్రతే వుంది.

తుపాన్ సృష్టించిన బీభత్సాన్ని కళ్ళారా చూస్తుంటే విపరీతమైన ఆవేదన కలిగింది. పిల్లలను కోల్పోయిన తల్లులు, తల్లుల ఒడిలోనే విగతజీవులైన పిల్లలు, ఆసరా కోల్పోయిన వృద్ధులు...అంతా భయావక స్మశాన వాతావరణం.

స్వచ్ఛంద సంస్థలు అనాథ శవ దహన సంస్కారాలు నిర్వహిస్తూ భూమిమీద ఇంకా మానవత్వం మిగిలి వుందని నిరూపిస్తున్నాయి.

కలరా వాక్సినేషన్లూ..మందులు...గాయాలు... ఏడుపులు...ఊపిరాడని పని...ఉక్కిరిబిక్కిరయ్యే పని... ఒంటరితనం మాటే గుర్తు లేదు పరిమళకి.

ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంటులో సామాన్లు సర్దుతున్న అటెండరు బెర్తు కిందికి చూసి ఉలిక్కిపడ్డాడు.

"బయటికి రా!" కసిరినట్టుగా అన్నాడు.

బిక్కుబిక్కుమంటూ వాలుగేళ్ళ పాప బయటకు వచ్చింది.

చేతిలో టెడ్డీబేర్ బొమ్మ వుంది. గులాబీ రంగు ఫ్రాక్ దుమ్ముకొట్టుకొని బురద మరకలతో నిండి వుంది. బాబ్డ్ కటింగ్. బొమ్మని గుండెలకి హత్తుకున్న తీరు చూస్తే ఆబొమ్మ ఆపాపకెంత ప్రియమైనదో తెలుస్తోంది.

కసురుతూ చేయిపట్టి ఆ పాపని బయటికి పంపించే ప్రయత్నం చేస్తున్నాడు అటెండరు.

అతడిని వారించి పాపని దగ్గరికి పిలిచింది పరిమళ.

"నీ పేరేంటి పాపా!" లాలనగా అడిగింది. తను అంత మెత్తగా మాట్లాడడం అటెండరుకే కాదు తనకీ కొత్తగానే వుంది.

పాప ఏడ్వడం మొదలుపెట్టింది. సముదాయించడానికి ప్రయత్నించింది పరిమళ. కొంతసేపటికి పాప ఏడుపు తగ్గింది.

అమ్మా నాన్నల ప్రశ్నకు "అమ్మా!" అని మళ్ళీ ఏడ్చింది పాప.

"అమ్మ...లేదు...చచ్చిపోయిందిట..ఆంటీ!

"నాకు అమ్మ లేదు.. నాన్నని నేను అసలు చూడలేదు.. పాప వెక్కిళ్ళు పరిమళను నిలువునా ద్రవింపజేశాయి.

"పాప మనతో వస్తుంది.." అటెడరు పరిమళ



మాటలకు ఆశ్చర్యపోయినా పైకి కన్పించనీయలేదు.

హైదరాబాద్ వచ్చాక పాప బంధువుల గురించి ఆరా తీయడం..టీ.వి, రేడియో ప్రకటనలు.. పేపర్లో ప్రకటించడం.. ఏం చేసినా ఫలితం లేకపోయింది.

ఈ పదిహేను రోజుల్లో పాప పరిమళకు బాగా దగ్గరైంది.

పరిమళ ఆఫీసు నుంచి ఇంటికి రాగానే పరుగెత్తుకుంటూ వికసించిన ముఖంతో ఎదురొస్తోంది పాప. ఇల్లంతా ఇద్దరు నవ్వులతో కళకళలాడుతోంది..ఎన్నాళ్ళిలా?..

పాపను అనాథ శరణాలయంలో చేర్చాలి..పాప అనాథ. ఎవరూ లేనిది. తనకి మాత్రం ఎవరున్నారు? తను అనాథ కాదా? రకరకాల ఆలోచనలు పరిమళను చుట్టుముట్టేస్తుంటే అలాగే మరో పది రోజులు గడిచాయి.

*** *** ***

ఆరోజు ఎలాగైనా పాపను అనాథ శరణాలయంలోచేర్చాలన్న ఆలోచనతో ఇంటికి వచ్చింది పరిమళ. ఎక్కడా అలికిడి లేదు. రోజూలా పాప ఎదురు రాలేదు. గదిలో జ్వరంతో మూలుగుతూ పడుకుని వున్న పాపని చూస్తే పరిమళకి కాళ్ళూ చేతులాడలేదు.

డాక్టర్‌కి ఫోన్ చేసింది. డాక్టర్ వచ్చి చెకప్ చేసి ప్రిస్క్రిప్షన్ వ్రాసిచ్చాడు.

వారం రోజులు సెలవు పెట్టి రాత్రింబవళ్ళు పాపకి సేవ చేస్తున్న పరిమళను చూసి పనివాళ్ళంతా ఆశ్చర్యపోయారు.


"ఆంటీ..నేను చచ్చిపోతే అమ్మ దగ్గరికి పోతానా! నాకిక్కడ ఎవరూ లేరు కదా!"

"తప్పు పాపా! అలా అనకూడదు. నీకు మేమంతా లేమూ!" పాప తల నిమురుతూ ఎన్నోసార్లు ధైర్యం చెప్పింది పరిమళ.

పాపని అనాథ శరణాలయంలో చేర్చే ఆలోచన మరో పదిరోజులు వాయిదా పడింది.

పాపకి జ్వరం పూర్తిగా తగ్గింది. మునుపటిలా ఇల్లంతా కలియతిరుగుతోంది ఆరోజు సాయంత్రం పాపను తయారుగా వుంచమని పని మనిషికి చెప్పి వెళ్ళింది ఆఫీసుకు.

సాయంత్రం ఆఫీసు నుంచి వచ్చేసరికి పాప



## విగ్ మార్చిన సుమన్

'అన్నమయ్య'లో వేంకటేశ్వర స్వామిగా అందరి మన్ననలను అందుకున్న హీరో సుమన్ కొత్తదనమంటే ముందుంటాడు. రామానాయుడు నిర్మిస్తున్న 'పెద్దమనుషులు' చిత్రం కోసం సుమన్ పక్క పాపిడి వున్న కొత్త విగ్ ఉపయోగిస్తున్నాడు. సంస్కృతి, సంప్రదాయాలూ, దేశభక్తీ వున్న ఈ పాత్రలో నేటివిటీ కోసం ఈ విగ్ వాడుతున్నాడట!

ఎదురు రాలెదు. పనిమనిషిని పాప గురించి అడిగింది.

"ఇప్పటిదాకా ఇక్కడే ఆడుకుందమ్మా! చూసానుండండి" అంటూ పనిమనిషి పావను పిలుస్తూ తోటలోకి వెళ్ళిపోయింది.

"పాపా! పాపీ!" ఇల్లంతా వెదికినా పాప జాడ లేదు. చివరికి పాప ఎక్కడుందో. పరిమళే పసిగట్టింది.

అల్మారా వెనక నుంచి చేయి పట్టుకుని బయటికి లాగింది పరిమళ.

పాప ముఖం చూస్తే నవ్వాగడంలేదు. దట్టంగా పౌడరు పులుముకుంది. బుగ్గలనిండా ఎర్రని లిప్‌స్టిక్. సర్కస్‌లో జోకర్‌లా వుంది. పరిమళకేసి బెదురు చూపులు చూస్తోంది. ఒక్కసారిగా రెండు చేతులు పరిమళ మెళ్ళో దండలాగా వేసింది.

'ఆంటీ! నన్ను ఇక్కడినుంచి పంపిత్తావా! నేను నీదగ్గరే వుంటాను. నాకు అమ్మ లేదు" ఏడుస్తూ కౌగిలించుకున్న పాపను అప్రయత్నంగా రెండు చేతులతో గుండెలకు హత్తుకుంది పరిమళ.

పరిమళ కళ్ళనిండా నీళ్ళు.

పాప వచ్చాక తనతో ఇంతకాలంగా సహజీవనం చేస్తున్న ఒంటరితనం తనకి తెలియకుండానే పారిపోయింది. ఈ చిన్న ప్రాణంతో అనుకోకుండా అందమైన అనుబంధం ఏర్పడింది.

'ఆంటీ! నన్ను పంపించేత్తావా! పరిమళ గడ్డం పట్టుకుని పాప అడుగుతోంది.

పరిమళ మనసును చుట్టుకున్న కొండచిలువ పూర్తిగా వదిలేసి మాయమయిందిప్పుడు.

పాపను గట్టిగా హృదయానికి హత్తుకుని ముద్దుల వర్షం కురిపించింది. ఆ చిట్టి చేతుల్లో తన మొహం దాచుకుని తెలియని ఆనందదం అనుభవించింది. మళ్ళీ అడుగుతోంది పాప.

"లేదమ్మా! నిన్నెక్కడికీ పంపను. నాకు నువ్వు.. నీకు నేను.. సరేనా! నేనింక నీ దగ్గరే వుంటాను"

"థాంక్యూ ఆంటీ" సున్నితంగా పరిమళ బుగ్గపై ముద్దుపెట్టింది పాప.

పరిమళకిప్పుడు నిజంగా తన జీవితంలో పరిమళం నిండినట్టనిపిస్తున్నది. తోటలోని పూలన్నీ పాప నవ్వుతో శ్రుతి కలుపుతున్నాయి.

---

# విన్నపాలు

## లోలాకులు:

ఉండాలా ఊడాలా ఎవరితోనన్నా ఉండాలా ఊడిపోవాలా ఉనికినుంచి మనికి నించి తనువునించి తనత్వాన్నించి వీడిపోవాలా ఊడిపోవాలా వానగాజుల్లా మొయిళ్ళు తొడుక్కున్న గగనం నించి గళం విప్పతూ జారిపోవాలా జీమూత జీవనపు కన్నీటి కాటుక మాటున చిక్కుకున్న చెమ్మ జిగురు పీకిపోవాలా వినువీధిన విశ్వప్రేయసనేది ఎక్కడా కన్పడదేమిటి చెప్మా అవున్లే నడిబజార్లో అదేగదా నగ్నభిక్షువు నీకు తెలీట్లేదుగానీ నువ్వెక్కడ పడిపోతావోననేగదా గగనం నీ వీపు వెనుక దాక్కుని ఓ అదృశ్య హస్తాన్ని కాచిపెట్టింది నేలన్నూ నిన్నెవుడూ నిలబెట్టే ఉంచుతూ ఉంటూంది కాదా పిలిచినపుడు నేను పలికేనో లేనో నేను పలవరించినపుడు మీరు పలకరించారో లేరోగాని సత్యం నిజంగా సాక్షాత్కారం పొందినవుడున్నూ శీలం అశ్లీలమవుతుందా పొలిమేర దాటిన పొలికేక మీరసలు వినగలరా ఆ గొంతులోని గోమాత పాలకేక విన్పిస్తుందా యోగేశ్వరాశ్రమంలో తనూ అతనూ ఒక తనువైనపుడు ఇంకా సన్యసించడమెందుకు ఉండాలా ఊడాలా పాటపాడుతూ పారిపోవాలా ఆఖరి సారిగా ఊగితూగి సోలిపోవాలా ఎలానయినా.

—మో

---